**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.03-05-2018.**

# ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ సిబ్బందితో నైట్ సేఫ్టీ డ్రైవ్

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా ఐ.పి.ఎస్ గారి పర్యవేక్షణలో ది.02.05.2018వ తేది అర్థరాత్రి 11.30 నుండి 01.30 వరకు విజయవాడ నగరంలోని 17 ముఖ్య కూడళ్ళనందు విజయవాడ ట్రాఫిక్ పోలీసు అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బందితో కలసి నైట్ సేఫ్టీ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా విజయవాడ నగరంలోని వివిద ప్రాంతాలైన 1) గొల్లపూడి వైజంక్షన్, 2) పాముల కాలువ సెంటర్, 3) కనకదుర్గా వారధి 4) పి.ఎన్.బి.ఎస్ గేటు, 5) పి.సి.ఆర్ జంక్షన్, 6) బెంజ్ సర్కిల్, 7) తాడిగడప 100 ఫీట్ రోడ్డు, 8) రామవరప్పాడు రింగు, 9) ప్రకాశం బ్యారేజ్, 10) ఎనికేపాడు సెంటర్, 11) పడవల రేవు సెంటర్, 12) ఫుడ్ జంక్షన్, 13) రైల్వేస్టేషన్, 14) కండ్రిక సెంటర్, 15) ఇబ్రహీంపట్నం సెంటర్, 16) పొట్టిపాడు టోల్ గేటు, 17) గండిగుంట జంక్షన్‌ల వద్ద రాత్రి 11.30 నుండి 01.30 వరకు ట్రాఫిక్ అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బందితో కలసి వాహనదారులపై నైట్ సేఫ్టీ డ్రైవ్‌ను నిర్వహించగా, ఈ డ్రైవ్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్‌ను, అనుమానాస్పద వ్యక్తుల కొరకు, చెడునడతగల రౌడి అండ్ సస్పెక్ట షీటర్లను చెక్ చేయడం, నిషేదిత పదార్దలు రవాణా చేసే వ్యక్తుల కొరకు, క్రైమ్ నేరస్థుల కొరకు డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ ముఖ్యమైన కూడళ్ళలో ఏ.సి.పిలు, ఇన్‌స్పెక్టర్స్ డ్రైవ్‌ను నిర్వహించారు.

ఈ క్రమంలో మద్యంసేవించి వాహనాలను నడుతున్నందున వాహనాలను ఆపిన 104-మోటారు సైకిళ్ళులను, 14-ఆటోలను, 16-కార్లను, 13-లారీలను, 2-బస్సులను, 1-టాటా ఏ.సి, మొత్తం-150 వాహనాలను సీజ్ చేయడం జరిగినది. మద్యంసేవించి పట్టుబడిన వారిలో 550+ ఎమ్.జి-4, 400+ఎమ్.జి-1, 300+ఎమ్.జి-2, 200+ఎమ్.జి-2 సేవించిన వారు ఉన్నారు.

విజయవాడ సిటీలో ప్రతి రోజు ఏదో ఒక ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహించబడతాయని తెలిపారు. వాహన తనిఖీ సమయంలో, పోలీసులు వాహనాలు ఆపినప్పుడు, వాహనాలు ఆపకుండా, ఓవర్ స్పీడుతో డ్రైవ్ చేసి, అక్కడినుండి తపించుకొనే ప్రయత్నంలో ప్రమాదాలకి గురువుతారని, వారి ప్రాణాలకే కాకుండా ప్రక్కవారి ప్రాణాలకి కూడా హని జరుగుతుందని, ప్రజలు పోలీసు వారికి వాహన తనిఖీ సమయంలో సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ట్రాఫిక్ డి.సి.పి శ్రీ టి.రామప్రసాద రావు గారు, క్రైమ్ ఏ.డి.సి.పి. శ్రీమతి షేక్ ష్రీన్ బేగం గారు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ నాగరాజు గారు, ట్రాఫిక్-1 ఏ.సి.పి శ్రీ మురళీ కృష్ణ గారు, ట్రాఫిక్-2 ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు, ట్రాఫిక్-3 ఏ.సి.పి శ్రీ రమేష్ గారు, ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

-- xx --